యజమానురాలు మృతదేహాన్ని ఇంట్లోకి వద్దన్నారు..

అడ్డుకున్న కిరాయిదారు.. పోలీసుల వత్తాసు..! ఇంటి యజమానిని ఢీకొట్టిన బైక్ హత్య కుట్ర ఉందంటూ ఆరోపణలు

మృతురాలు సూరం రమణమ్మ (ఫైల్)

రమణమ్మ మృతదేహాన్ని అంబులెన్స్‌లో గాంధీ మార్చురీకి తరలిస్తున్న పోలీసులు

వెంగళరావునగర్, ఫిబ్రవరి 29 : ఇంటి యజమాని అనుమానాస్పదస్థితిలో ప్రమాదానికి గురై చనిపోయింది. చివరి క్షణంలో తన ఇంటి నుంచే అంత్యక్రియలు జరగాలని కోరుకున్నది. ఆమె చనిపోయాక.. కుటుంబ సభ్యులు సొంతింటికి మృతదేహాన్ని తీసుకురాగా, కిరాయిదారు అడ్డుకున్నది. ఆమెకు పోలీసులు కూడా వత్తాసు పలకడం విస్మయానికి గురిచేసింది. మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటన వివరాలు పోలీసులు, బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కొండాపూర్ నివాసి సూరం రమణమ్మ (81) అమీర్‌పేట వెస్ట్ శ్రీనివాసకాలనీలో ఉన్న తన ఐదంతస్తుల భవనాన్ని 2021, అక్టోబర్ 1న ఓ మహిళకు అద్దెకు ఇచ్చింది. అందులో ఆమె లేడీస్ హాస్టల్ నిర్వహిస్తున్నది. కొన్నాళ్లకు అద్దె చెల్లించడం మానేయడంతో తనకు కిరాయి ఇవ్వకుంటే ఇల్లు ఖాళీ చేయాలని యజమానురాలు కోరుతూ వచ్చింది. ఇంతలో బిల్డింగ్ ఖాళీ చేయకుండా ఉండేందుకు సిటీ సివిల్ కోర్టు నుంచి కిరాయిదారు స్టేటస్ కో ఆర్డర్ తెచ్చుకున్నది. ఆ తర్వాత స్టేటస్ కో ఆర్డర్‌ను యజమాని రద్దు చేయించింది. అయినా, కిరాయిదారు భవనం ఖాళీ చేయకపోవడంతో ఇరువురి మధ్య వివాదం కొనసాగుతున్నది.

బైక్ ఢీ కొట్టడంతో..

ఫిబ్రవరి 11న వెస్ట్ శ్రీనివాస్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశానికి హాజరయ్యేందుకు వస్తున్న రమణమ్మను గుర్తుతెలియని వ్యక్తి బైక్‌తో ఢీకొట్టాడు. ఆమె కాలుకు తీవ్ర గాయం కావడంతో ఆస్పత్రిలో చేర్పించారు. తన ఇంటిని ఖాళీ చేయకుండా.. తనను అంతమొందించాలనే కుట్రతో తన కిరాయిదారే రోడ్డు ప్రమాదం చేయించారని రమణమ్మతో పాటు ఆమె కుటుంబసభ్యులు ఆరోపించారు. అయితే, చికిత్స పొందుతున్న సమయంలో తాను చనిపోతే అంత్యక్రియలు ఇంటి నుంచే జరగాలని కుటుంబ సభ్యులను రమణమ్మ కోరింది. గురువారం ఆమె మృతి చెందడంతో.. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని ఫ్రీజర్‌లో పెట్టి ఇంటికి తీసుకొచ్చారు.

కిరాయిదారు హల్‌చల్.. పోలీసుల ఎంట్రీ..

రమణమ్మ మృతదేహాన్ని ఇంటికి తేగా.. ఇంట్లో అద్దెకు ఉండే కిరాయిదారు, ఆమె భర్త కలిసి అడ్డుకున్నారు. ఇంట్లోకి శవాన్ని రానిచ్చేది లేదంటూ.. గొడవకు దిగారు. తన అమ్మమ్మ మృతదేహాన్ని ఆమె ఇంటికే తెచ్చామని, ఆమె ఇంటికి రాకుండా అడ్డుపడడానికి మీరెవ్వరంటూ.. మృతురాలి మనువడు కిరాయిదారును నిలదీశాడు. ఇంతలో తమ ఇంటి వద్దకు కొందరు వచ్చి గొడవ చేస్తున్నారంటూ కిరాయిదారు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. ప్రమోద్‌తో పాటు అతడి కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. పోలీసుల చేష్టలతో స్థానికులు, మృతురాలి బంధువులు ఆశ్చర్యపోయారు. ఇంత అన్యాయమా..? అంటూ పోలీసులపై మండిపడ్డారు. ఈ క్రమంలో తమపై దాడి చేశాడంటూ మృతురాలి మనవడు ప్రమోద్‌పై పోలీసులకు కిరాయిదారు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమోద్‌తోపాటు మరికొంత మందిని అదుపులోకి తీసుకుని మధురానగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు మోహరించారు. ఇందులో భాగంగానే రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందిన రమణమ్మ మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు గాంధీ దవాఖానకు తరలించారు.

పోలీసుల అండతోనే జరుగుతుంది

రమారెడ్డి, మృతురాలి కుమార్తె

ఇది మా ఇల్లు. నాన్న ఎంతో కష్టపడి ఈ ఇల్లు కట్టారు. అమ్మ చనిపోవడంతో ఆమె మృతదేహం ఉన్న ఫ్రీజర్ బాక్స్‌ను ఇంటికి తెచ్చుకుంటే మమ్మల్ని ఇంట్లోకి రానివ్వకుండా కబ్జాదారులు గెంటేశారు. పోలీసుల అండ చూసుకుని కబ్జాదారులు ఇంటి యజమానులైన మాపైనే దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. ఈ ఇంటిని కబ్జా చేసేందుకు పత్రాలపై సంతకాలు చేయాలని మా అమ్మను, మమ్మల్ని కిరాయిదారులు బెదిరించారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే ఉదయభాను మరదలినని.. వరంగల్ డీఐజీ మరదలినని దబాయించారు. తల్లి రమణమ్మను బైక్‌తో ఢీకొట్టించి చివరకు చంపేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అమ్మని బైక్‌తో ఢీకొట్టి చంపినవారిని పోలీసులు ఇంతవరకు అరెస్టు చేయలేదు. మా అమ్మ అంత్యక్రియలు చేయడానికి వచ్చిన కొడుకుని కూడాపోలీసులు అదుపులోకి తీసుకుని సెల్‌ఫోన్లు లాక్కున్నారు. మాకు న్యాయం కావాలి.

కాగా, రోడ్డు ప్రమాదంతో హత్య చేశారని, కుట్రపూరితంగా ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్న క్రమంలో మధురానగర్ పోలీసులు ఎందుకు ప్రమాదానికి కారణమైన వ్యక్తిని గుర్తించలేదు..అనేది ఆరోపణలకు మరింత బలాన్నిస్తున్నది.

ఇరువర్గాల మధ్య వివాదం ఉంది : ఏసీపీ మోహన్‌కుమార్

బైక్‌తో ఢీకొట్టి రమణమ్మ ప్రాణాలు పోవడానికి కారణకుడైన నిందితుడ్ని గుర్తించి త్వరలోనే పట్టుకుంటాం. ఆ భవనం విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం నడుస్తోంది. మేం ఎవరికి వత్తాసు పలకడం లేదు. మాపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు. అవన్నీ అవాస్తవాలు. రూ.30 లక్షలు వెచ్చించి లేడీస్ హాస్టల్ ఏర్పాటు చేసుకున్నట్లు అద్దెకున్న కిరాయిదారులు చెబుతున్నారు. రమణమ్మ మృతదేహం ఇంటి వద్దకు తెచ్చినప్పుడు గొడవ జరుగుతుందన్న సమాచారంతోనే పోలీసులు అక్కడికి వెళ్లి చర్యలు తీసుకున్నారు. రమణమ్మ అంత్యక్రియల ఆమె ఇంటి నుంచే జరుపుకోవచ్చని వాళ్లకు సూచించాం. ఎవరికి ఇబ్బందులు జరగకుండా, గొడవ పడకుండా కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలని సూచించాం. భవనంలోని లేడీస్ హాస్టల్ వారికి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు పరదాలు ఏర్పాటు చేయించాం.

ఇబ్రహీంబాగ్‌లో ప్రమాదం
నిండు గర్భిణి సహా ముగ్గురి మృతి

రోడ్డు ప్రమాదం దృశ్యం

మెహిదీపట్నం, ఫిబ్రవరి 29: వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి వెళ్తుండగా.. టిప్పర్ రూపంలో వచ్చిన మృత్యువు దంపతులతో పాటు రెండేళ్ల బాలుడిని బలిగొన్నది. మృతురాలు ఏడు నెలల గర్భిణి. ఈ ప్రమాదం గురువారం గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీంబాగ్ క్రాస్ రోడ్‌లో జరిగింది. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా దోమ మండలం బండ్ల చంద్రారం గ్రామానికి చెందిన గోపాల్ (38), రేణుక(26) దంపతులు. గండిపేట మండలం మంచిరేవుల గ్రామంలో ఉంటున్నారు. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ దంపతులకు రెండేళ్ల కుమారుడు అర్జున్. రేణుక ప్రస్తుతం ఏడు నెలల గర్భిణి. గురువారం ఉదయం గోపాల్ తన బైక్‌పై భార్య, కుమారుడిని తీసుకొని.. రేణుకకు వైద్య పరీక్షల నిమిత్తం గోల్కొండ ఏరియా ఆస్పత్రికి బయలుదేరాడు. ఇబ్రహీంబాగ్ క్రాస్‌రోడ్ వద్దకు రాగానే.. ఎదురుగా వచ్చిన టిప్పర్ వీరి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వీరి బైక్ టిప్పర్ వెనుక చక్రాల కిందకు పోయింది. ఆ ప్రమాదంలో అర్జున్ అక్కడికక్కడే మృతి చెందాడు. గోపాల్, రేణుకకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని ఉస్మానియా ఆస్పత్రికి తీసుకువెళ్లగా.. చికిత్స పొందుతూ గోపాల్, రేణుక కూడా మృతి చెందారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి.. బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది.

బియ్యం ఒకటే రకం.. బ్రాండ్లు మాత్రం వేర్వేరు..
మోసం చేస్తున్న వ్యాపార సంస్థ గుట్టురట్టు

తనిఖీలు చేస్తున్న పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి29: బియ్యం ఒకటే రకం.. బ్రాండ్లు మాత్రం వేర్వేరు.. బ్రాండెడ్ రైస్ పేరుతో వినియోగదారులను నిలువునా మోసం చేస్తున్న వ్యాపార సంస్థ గుట్టును పౌర సరఫరాల అధికారులు రట్టు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. మైలార్‌దేవ్‌పల్లి టాటానగర్‌లోని మూల్‌చంద్ జగన్నాథ్ రైస్ ట్రేడర్స్‌పై దాడులు చేసి, పెద్ద ఎత్తున బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సదరు బియ్యం వ్యాపార సంస్థపై కాపీ రైట్ చట్టం కింద మైలార్‌దేవ్‌పల్లి ఠాణాలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సదరు వ్యాపార సంస్థపై కేసు నమోదు చేసి రట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒకే రకమైన బియ్యాన్ని వివిధ బ్రాండ్ల పేరుతో విక్రయిస్తున్నారన్న ఫిర్యాదులపై మూల్‌చంద్ జగన్నాథ్ రైస్ ట్రేడర్స్‌పై దాడులు చేసి, పెద్ద ఎత్తున బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సదరు బియ్యం వ్యాపార సంస్థపై కాపీ రైట్ చట్టం కింద మైలార్‌దేవ్‌పల్లి ఠాణాలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సదరు వ్యాపార సంస్థపై కేసు నమోదు చేసి రట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు.

భార్యను వేధించిన భర్తకు ఏడాది జైలుశిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఫిబ్రవరి 29(నమస్తే తెలంగాణ): కట్టుకున్న భార్యను అనుమానంతో వేధించిన భర్త దేవరకొండ వెంకట సుబ్రహ్మణ్య సోమయాజులు(53)కు ఏడాది జైలు శిక్ష, ఐదువందల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా మూడవ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కొత్త రవి తీర్పునిచ్చారు. అసిస్టెంట్ పీపీ గోపాల్ కథనం ప్రకారం.. వనస్థలిపురానికి చెందిన సరితకు డి.వి.ఎస్.సోమయాజులుతో 1999లో వివాహం జరిగింది. కొంత కాలం తరువాత సోమయాజులు నిత్యం భార్యను వేధించడంతో ఆమె 2020, ఫిబ్రవరి 17న సరూర్‌నగర్ మహిళా పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం.. నిందితుడైన భర్తకు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

స్వగ్రామానికి వెళ్తున్నానంటూ..
ఇద్దరు పిల్లలతోసహా తల్లి అదృశ్యం

వివాహిత కాంచన(ఫైల్)

చిన్నారులు సాన్వి, సాయినాథ్(ఫైల్)

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 29: స్వగ్రామానికి వెళ్తున్నానంటూ ఇరుగు పొరుగు వారికి చెప్పి.. తన ఇద్దరు పిల్లలతో సహా వివాహిత అదృశ్యమైంది. ఈ ఘటన సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఎస్ఐ జి.మధుసూదన్ కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన సతీశ్ బాబూరావు మీర్జాపురే, కాంచన భార్యాభర్తలు. వీరికి ఇద్దరు సంతానం. బతుకుదెరువు నిమిత్తం నగరానికి వచ్చి.. ఇసామియాబజార్‌లో ఉంటున్నారు. సతీశ్ బాబూరావు లారీ డ్రైవర్. ఇదిలా ఉండగా.. ఫిబ్రవరి 25న మధ్యాహ్నం సమయంలో కాంచన(25), కూతురు సాన్వీ(6), కుమారుడు సాయినాథ్(4)ను వెంటబెట్టుకొని.. తన స్వగ్రామమైన మహారాష్ట్రకు వెళ్తున్నట్టు చెప్పి.. ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఇంటికి వచ్చిన సతీశ్ బాబురావుకు భార్యాపిల్లలు కనిపించకపోవడంతో కంగారుపడి.. చుట్టుపక్కల వాకబు చేశాడు. కాంచన ఇద్దరు పిల్లలను తీసుకొని స్వగ్రామం వెళ్తున్నట్లు చెప్పిందని ఇరుగు పొరుగువారు చెప్పారు. దీంతో అతడు మహారాష్ట్రలో ఉన్న బంధువులను తెలుసుకోగా.. అక్కడికి రాలేదని చెప్పారు. పలుచోట్ల గాలించినా ఫలితం లేక పోవడంతో సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారమివ్వాలని ఎస్ఐ మధుసూదన్ తెలిపారు.

జైలుకు వెళ్లొచ్చినా..
బుద్ధిమారలేదు

స్వీట్‌బాక్స్‌లో హాషిష్ ఆయిల్ విక్రయానికి యత్నం.. మేడ్చల్ ఎస్ఓటీకి చిక్కిన 71ఏండ్ల వృద్ధుడు

నిందితుడు కుర్రు శంకర్‌రావు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 29: నాలుగున్నరేండ్లు జైలు జీవితం గడిపాడు. అయినా.. అతడి బుద్ధిమారలేదు. తిరిగి నేరాల బాటనే ఎంచుకున్న ఆ వృద్ధుడు పోలీసులకు చిక్కి.. కటకటాల పాలయ్యాడు. అతడి వద్ద నుంచి రూ.ఐదు లక్షల విలువజేసే హాషీష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి ప్రాంతానికి చెందిన శంకర్‌రావు (71) గురువారం దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గండిమైసమ్మ చౌరస్తా వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్నాడు. అక్కడే ఉన్న మేడ్చల్ ఎస్ఓటీ పోలీసుల కంటపడ్డాడు. అతడిని అదుపులోకి తీసుకొని విచారించారు. అతడి వద్ద లభించిన ఓ స్వీట్‌బాక్స్‌లో సుమారు రూ.5 లక్షల విలువజేసే హాషీష్ ఆయిల్ బయటపడింది. అదుపులోకి తీసుకొని విచారించగా.. 2019, మార్చి 1న రాజేంద్రనగర్ ఔటర్ రింగ్‌రోడ్ వద్ద ఎస్‌సీబీకి 744.2 కిలోల గంజాయితో పట్టుబడ్డాడు. దీంతో అతడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించగా దాదాపు నాలుగున్నరేండ్లు జైలు జీవితం గడపాడు. బయటకు వచ్చిన తర్వాత బుద్ధితో ఉండాల్సిన అతడు తిరిగి నేరాల బాటనే ఎంచుకొని కటకటాలోకి వెళ్లాడు. నిందితుడిని, అతడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న హాషీష్ ఆయిల్‌ను ఎస్ఓటీ పోలీసులు తదుపరి దర్యాప్తు నిమిత్తం దుండిగల్ పోలీసులకు అప్పగించారు.

రాచకొండ నుంచి 14 మంది సీఐలు
మల్టీజోన్-2కు సరెండర్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 29 (నమస్తే తెలంగాణ): రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో పనిచేస్తున్న 14 మంది ఇన్‌స్పెక్టర్లను మల్టీజోన్- 2కు సరెండర్ చేస్తూ పోలీసు కమిషనర్ తరుణ్‌జోషి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్. నిరంజన్ (పీసీఆర్, యాదాద్రి భువనగిరి డీపీఓ), ఎం.మహేశ్ (కుషాయిగూడ పీఎస్, ఎస్‌హెచ్‌ఓ), జి.గోవర్ధనగిరి (ఘట్‌కేసర్ పీఎస్, ఎస్‌హెచ్‌ఓ), జి.మంజుల (ఉప్పల్, మహిళా పీఎస్), బి.సాయి ప్రకాశ్ గౌడ్ (డీఐ, కుషాయిగూడ, పీఎస్), బి.వెంకటయ్య(డీఐ, వనస్థలిపురం పీఎస్),ఎల్.బాలుచవాన్ (వనస్థలిపురం, ట్రాఫిక్-1), పి.రఘువీర్‌రెడ్డి (కుషాయిగూడ, ట్రాఫిక్-1), ఆర్.సైదులు (చౌటుప్పల్, ట్రాఫిక్-1), ఈ.జంగయ్య(ఎస్ఓటీ-2), పి.సైదులు (ఎస్ఓటీ-2), ఎన్.జయరామ్ (సీసీఎస్, ఎల్బీనగర్), కె.సత్యనారాయణ (సీసీఎస్, మల్కాజిగిరి అటాచ్డ్ టూ సీసీఎస్ ఎల్బీనగర్), టి.కిరణ్‌కుమార్(సైబర్ క్రైమ్స్) జాబితాలో ఉన్నారు. కాగా, మల్టీజోన్-1 ఐజీగా ఐపీఎస్ అధికారి రంగనాథ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీ

మూసాపేట, ఫిబ్రవరి 29: గుర్తు తెలియని వ్యక్తులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీకి ప్రయత్నించారు. కూకట్‌పల్లి పోలీసుల కథనం ప్రకారం.. ప్రశాంత్‌నగర్‌లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం బుధవారం రోజువారీ మాదిరిగానే పనిచేసింది. బుధవారం సాయంత్రం విధులు ముగించుకున్న సిబ్బంది కార్యాలయానికి తాళాలు వేసి వెళ్లిపోయారు. గురువారం ఉదయం కార్యాలయానికి వచ్చి చూడగా.. రికార్డు రూం తాళాలు పగలగొట్టి ఉన్నాయి. ఇది గమనించిన సిబ్బంది వెంటనే సబ్ రిజిస్ట్రార్ సతీష్‌కు సమాచారమిచ్చారు. సబ్ రిజిస్ట్రార్ ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ ఘటనా స్థలాన్ని పరిశీలించి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

కాచిగూడ, ఫిబ్రవరి 29: మనస్తాపంతో రైలు కిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి కథనం ప్రకారం.. బీహార్‌కు చెందిన వికాస్‌కుమార్(40) కూలీ. కొన్నేండ్లుగా తాగుడుకు బానిసయ్యాడు.. గత పదేండ్లుగా భార్యాపిల్లలను సరిగ్గా చూసుకోవడంలేదు. దీంతో మనస్తాపం చెందిన అతడు సూసైడ్‌నోట్ రాసి గురువారం తెల్లవారుజామున మలక్‌పేట రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాం-2లో ఎంఎంటీఎస్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ రైల్వే పోలీసులు తెలిపారు.

ఆర్థిక సమస్యలతో యువకుడి ఆత్మహత్య

బంజారాహిల్స్, ఫిబ్రవరి 29: బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకోవడంతోపాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఫిలింనగర్‌లోని వినాయక్‌నగర్‌లో నివాసి డి.సూర్యనగేశ్ (23) కొంతకాలంగా బెట్టింగ్‌లకు బానిసై.. పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకొని, ఆరునెలల కిందట ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సకాలంలో ఆస్పత్రిలో చేర్పించడంతో ప్రాణాపాయం తప్పింది.

కాగా, గతంలో చేసిన అప్పుల భారం ఎక్కువ కావడంతో తీవ్ర మనోవేదనకు గురైన సూర్యనగేశ్ బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుడి తండ్రి నాగరాజు ఇచ్చిన ఫిర్యాదుతో ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 11/04 - కామాఖ్య; ★12/05, 26/05 - చార్‌ధామ్; ★02/07, 16/07 - నవదేవి అమర్‌నాథ్; ★25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం @ 9908844377. NT-311964

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

HOME TUTIONS

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

RENTAL-GUEST HOUSE

★Guest House / Function Hall at Shamshabad for Marriages / Birthday /Cinema Suitings / Serials & Other Events. 8328120057, 9542350159. NT-311851

PLOT FOR SALE

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రెస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

★Open Plot 267 Sq.yrds, N/W Facing, Both 40' Road Facing, Aushapur, Near Highway Road, Ghatkesar. Ph: 9603159939. NT-311576

★కడ్తాల్ Nr. ఫార్మాసిటీ దగ్గరలో DTCP వెంచర్ గజం: 9,990/- యాదాద్రికి సమీపంలో గజం: 5,490/-, 8,990/- (DTCP), యాచారం దగ్గరలో DTCP Rs. 8,990/-. 25% పేమెంట్ చేసిన వారికి అన్ని వెంచర్లకు 10 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9908305232. NT-319707

★Two Open Plots 21 & 196 at S.No. 237, Admeasuring 252 Sq.yds. each in NFC Nagar, Near Ghatkesar are for Sale. Interested Parties may Contact: 9052114489, 9866117556. No Agents will be entertained. NT-328053

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ స్ప్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-Jella

★ఎర్రచందనం వ్యవసాయ భూమి కొనుగోలు చేసి కోటీశ్వరులు అవ్వండి. ఎకరం, 1/2 ఎకరం, 1/4 ఎకరం ప్లాట్స్ కలవు. సంప్ర: 7989747927. NT-319979

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-319744

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

LAND FOR SALE

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 9 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

LAND FOR SALE

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

HOUSE FOR SALE

★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

WANTED

jobs Apply Now!

★RTC క్రాస్ రోడ్ గాంధీనగర్ బాయ్స్ హాస్టల్‌లో వంట చేయుటకు స్త్రీ, పురుషులు భార్యాభర్తలు మరియు హెల్పర్స్ కావలెను. జీతం, ఫ్రీ వసతి, భోజనం. Ph: 9618940159 / 9949338350. NT-319684

★సెక్యూరిటీ గార్డ్ M/F ASO, కంప్యూటర్ ఆపరేటర్, హౌస్‌కీపింగ్, ఆఫీస్ బాయ్, ఎక్స్ సర్వీస్‌మెన్, సెక్యూరిటీ గార్